భారత ప్రభుత్వము

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

सत्यमेव जयते

# సాంకేతిక సంస్థల చట్టము, 1961

(1961లోని 59వ చట్టము)

**[1 జూన్, 2012న ఉన్నట్లుగా]**

# The Institutes of Technology Act, 1961

[Act No.59 of 1961]

**[As on 1st June, 2012]**

భారత ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
ప్రభుత్వ సచివాలయ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించి ప్రచురించబడినది.

2012

మూల్యము : రూ. 8.00

అవతారిక

ఈ ముద్రణలో జూన్ 1, 2012వ ఉన్నట్లుగా సాంకేతిక సంస్థల చట్టము, 1961 (1961లోని 59వ చట్టము) యొక్క ప్రాధికృత తెలుగు పాఠము కలదు. ఈ పాఠమును 13 జూన్, 2012 తేదీగల భారత రాజపత్రము అసాధారణ భాగము XVI, అనుభాగము 1, సంఖ్య 2, సంపుటము 21లో 30 నుండి 53 వరకు గల పుటలలో ప్రచురించడమైనది.

ఈ తెలుగు పాఠమును, రాష్ట్రపతి ప్రాధికారమునుసరించి ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రచురించడమైనది. అట్లు ప్రచురించిన మీదట, ఈ అనువాదము ఆ చట్టమునకు ప్రాధికృత తెలుగు పాఠమైనది.

న్యూ ఢిల్లీ,
తేదీ: 28 జూన్, 2012.

వి.కె. భాసిన్,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

## PREFACE

This edition of The Institutes of Technology Act, 1965 [Act No.59 of 1961] as on June 1, 2015 contains the authoritative text of that Act in Telugu which was published in the Gazette of India Extraordinary Part XVI, Section 1, No.2, Vol. 21, dated 13th June, 2012 on pages from 30 to 53.

This Telugu text was published under the authority of the President under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 and on such publication it became the authoritative text of that Act in Telugu.

New Delhi,
Dated: 28th June, 2012.

V.K. BHASIN,
Secretary to Govt. of India.

J-110-1

# సాంకేతిక సంస్థల చట్టము, 1961

## (1961లో 59వ చట్టము)

### పరిచ్ఛేద క్రమము

పరిచ్ఛేదము | పుట

అధ్యాయము - I

ప్రారంభిక


| | | |
|---|---|---|
| 1. | సంగ్రహనామము, మరియు ప్రారంభము. | ... 1 |
| 2. | కొన్ని సంస్థలను జాతీయ ప్రాముఖ్యము గల సంస్థలుగా ప్రఖ్యానించుట. | ... 1 |
| 3. | నిర్వచనములు. | ... 1 |


అధ్యాయము - II

సంస్థలు.


| | | |
|---|---|---|
| 4. | సంస్థల నిగమము. | ... 3 |
| 5. | సంస్థలను నిగమితము చేయుట వలన ప్రభావము. | ... 4 |
| 5-ఏ. | రూర్కీ సాంకేతిక సంస్థను నిగమితము చేయుట వలన ప్రభావము. | ... 4 |
| 6. | సంస్థల అధికారములు. | ... 6 |
| 7. | సంస్థలు అన్ని జాతులు మరియు వర్గముల వారి కొరకు అందుబాటులో ఉండుట. | ... 7 |
| 8. | సంస్థలో బోధన. | ... 7 |
| 9. | విజిటరు. | ... 7 |
| 10. | సంస్థల ప్రాధికారులు. | ... 8 |
| 11. | గవర్నర్ల బోర్డు. | ... 8 |
| 12. | బోర్డు సభ్యుల పదవీ కాలావధి, వారి పదవులలోని ఖాళీలు, వారికి చెల్లింపవలసిన బత్తెములు. | ... 8 |
| 13. | బోర్డు కృత్యములు. | ... 9 |
| 14. | సెనేటు. | ... 10 |
| 15. | సెనేటు కృత్యములు. | ... 10 |
| 16. | బోర్డు ఛైర్మను. | ... 10 |
| 17. | డైరెక్టరు. | ... 11 |
| 18. | డిప్యూటీ డైరెక్టరు. | ... 11 |
| 19. | రిజిస్ట్రారు. | ... 11 |

20. ఇతర ప్రాధికారులు మరియు అధికారులు. ... 12
21. కేంద్ర ప్రభుత్వముచే గ్రాంట్లు. ... 12
22. సంస్థ నిధి. ... 12
23. లెక్కలు మరియు ఆడిటు. ... 12
24. పింఛను మరియు భవిష్యనిధి. ... 13
25. నియామకములు. ... 13
26. పరినియమములు. ... 13
27. పరినియమములు చేయు పద్ధతి. ... 14
28. అధ్యాదేశములు. ... 15
29. అధ్యాదేశములను చేయు పద్ధతి. ... 15
30. మధ్యవర్తిత్వ ట్రిబ్యునలు. ... 16

అధ్యాయము - III

కౌన్సిలు.

31. కౌన్సిలు స్థాపన. ... 16
32. కౌన్సిలు సభ్యుల పదవీ కాలావధి, వారి పదవులలోని ఖాళీలు, వారికి చెల్లింపదగిన బత్తెములు. ... 17
33. కౌన్సిలు కృత్యములు. ... 18
34. కౌన్సిలు యొక్క ఛైర్మను. ... 19
35. ఈ అధ్యాయములోని విషయములకు సంబంధించి నియమములు చేయుటకు అధికారము. ... 19

అధ్యాయము - IV

వివిధ విషయములు.

36. ఖాళీలు మొదలగు వాటి మూలంగా చర్యలు మరియు ప్రక్రియలు శాసన మాన్యత లేనివి కాకుండుట. ... 20
37. చిక్కులను తొలగించు అధికారము. ... 20
38. పరివర్తనకాలిక నిబంధనలు. ... 20
39. రద్దు మరియు వ్యావృత్తులు. ... 23

# సాంకేతిక సంస్థల చట్టము, 1961

## (1961లోని 59వ చట్టము)

(19 డిసెంబరు, 1961)

**కొన్ని సాంకేతిక సంస్థలను జాతీయ ప్రాముఖ్యము గల సంస్థలుగా ప్రఖ్యానించుటకును, అట్టి సంస్థలకు, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్‌పూర్‌కు సంబంధించిన కొన్ని విషయాల కొరకు నిబంధనలు చేయుటకైన చట్టము.**

భారత గణరాజ్యము యొక్క పన్నెండవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

### అధ్యాయము - I

### ప్రారంభిక

సంగ్రహనామము, మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును సాంకేతిక సంస్థల చట్టము, 1961 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన* అమలులోనికి వచ్చును, మరియు ఈ చట్టమునందలి వేర్వేరు నిబంధనల కొరకు వేర్వేరు తేదీలను నియతము చేయవచ్చును.

కొన్ని సంస్థలను జాతీయ ప్రాముఖ్యము గల సంస్థలుగా ప్రఖ్యానించుట.

2. ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ముంబయి, ది కాలేజీ ఆఫ్ ఇంజవీరింగు అండ్ టెక్నాలజి, ఢిల్లీ, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతి, అస్సాం, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, కాన్పూరు, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, మద్రాసు మరియు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీ అని పిలువబడే ఈ సంస్థలను జాతీయ ప్రాముఖ్యముగల సంస్థలుగా చేయాలను ఉద్దేశంతో, అట్టి ప్రతి సంస్థను, జాతీయ ప్రాముఖ్యము గల సంస్థగా, ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది.

నిర్వచనములు.

3. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) ఏదేని సంస్థకు సంబంధించి, "బోర్డు" అనగా దాని గవర్నర్ల బోర్డు అని అర్థము;

(బి) "చైర్మను" అనగా బోర్డు చైర్మను అని అర్థము;

(సి) "తత్ సమాన సంస్థ" అనగా,

(i) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ముంబయి అని పిలువబడే సంఘమునకు సంబంధించి ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ముంబయి అనియు;

---

* 1-4-1962, ఎస్.ఓ.929, తేదీ 23-3-1962 అధిసూచన ద్వారా

(iఎ) ది కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగు అండ్ టెక్నాలజి, ఢిల్లీ అని పిలువబడే సంఘమునకు సంబంధించి, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఢిల్లీ అనియు;

(iబి) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతి, అస్సాం అని పిలువబడే సంఘమునకు సంబంధించి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతి అనియు;

(ii) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, (కాన్పూరు) సంఘము అని పిలువబడే సంఘమునకు సంబంధించి ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, కాన్పూరు అనియు;

(iii) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, మద్రాసు అని పిలువబడే సంఘమునకు సంబంధించి, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, మద్రాసు; మరియు

(iv) రూర్కీ విశ్వవిద్యాలయము, రూర్కీకి సంబంధించి, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీ అనియు అర్థము;

(డి) "కౌన్సిలు" అనగా 31వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటైన కౌన్సిలు అని అర్థము;

(ఇ) ఏదేని సంస్థకు సంబంధించి "డిప్యూటీ డైరెక్టరు" అనగా ఆ సంస్థ డిప్యూటీ డైరెక్టరు అని అర్థము;

(ఎఫ్) ఏదేని సంస్థకు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ సంస్థ డైరెక్టరు అని అర్థము;

(జి) "సంస్థ" అనగా 2వ పరిచ్ఛేదములో పేర్కొనిన సంస్థలలో ఏదేని సంస్థ అని అర్థము, మరియు ఈ పదపరిధియందు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, (ఖరగ్ పూర్) చట్టము, 1956 (1956లోని 5వ చట్టము) క్రింద నిగమిత మొనర్చబడిన ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్‌పూర్ చేరియుండును;

(హెచ్) ఏదేని సంస్థకు సంబంధించి "రిజిస్ట్రారు" అనగా ఆ సంస్థ రిజిస్ట్రారు అని అర్థము;

(ఐ) ఏదేని సంస్థకుసంబంధించి "సెనేటు" అనగా ఆ సంస్థ సెనేటు అని అర్థము;

(జె) "సంఘము" అనగా సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 (1860లోని 21వ చట్టము) క్రింద రిజిస్టరైన ఈ క్రింది సంఘములలో ఏదేని సంఘము అని అర్థము, అదేదనగా:-

(i) . ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ముంబయి;

(iఎ) ది కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగు అండ్ టెక్నాలజి, ఢిల్లీ;

(iబి) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతి, అస్సాం;

(ii) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, (కాన్పూరు) సంఘము;

(iii) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, మద్రాసు;

(కె) ఏదేని సంస్థకు సంబంధించి "పరినియమములు" మరియు "అధ్యాదేశములు" అనగా, ఈ చట్టము క్రింద చేయబడిన సంస్థ పరినియమములు, అధ్యాదేశములు అని అర్థము;

(ఎల్) "రూర్కీ విశ్వవిద్యాలయము" అనగా రూర్కీ విశ్వవిద్యాలయ చట్టము, 1947 (1948లోని IXవ ఉత్తర ప్రదేశ్ చట్టము) క్రింద ఏర్పాటైన రూర్కీ విశ్వ విద్యాలయము అని అర్థము;

## అధ్యాయము - II
## సంస్థలు

సంస్థల నిగమనము.

4.(1) 2వ పరిచ్ఛేదములో పేర్కొనిన ప్రతి సంస్థ, శాశ్వత ఉత్తరాధికారము సామాన్య మొహరును కలిగియుండి ఒక నిగమ నికాయముగా ఉండును. సదరు నిగమ నామముతో అది దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

(1-ఏ) ది కాలేజీ ఆఫ్ ఇంజనీరింగు అండ్ టెక్నాలజి, ఢిల్లీ అట్లు నిగమితమొనర్చబడిన మీదట ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఢిల్లీ అని పిలువబడవలెను.

(1-బీ) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతి, అస్సాం అట్లు నిగమితమొనర్చబడిన మీదట ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతి అని పిలువబడవలెను.

(1-సీ) రూర్కీ విశ్వవిద్యాలయము, రూర్కీ అట్లు నిగమితమొనర్చబడిన మీదట ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీ అని పిలువబడవలెను.

(2) సదరు సంస్థలలో ప్రతియొక నిగమ నికాయము, ఛైర్మను, డైరెక్టరు మరియు ఆ సంస్థలో తత్సమయమున బోర్డు యొక్క ఇతర సభ్యులతో ఏర్పాటు చేయవలెను.

సంస్థలను నిగమితము చేయుటవలన ప్రభావము.

5. ఈ చట్టము ప్రారంభమైన మీదట మరియు అప్పటి నుండి,-

(ఎ) (ఈ చట్టములో కాకుండా) ఏదేని ఇతర శాసనము లేదా ఏదేని కాంట్రాక్టు లేదా ఏదేని ఇతర పత్రములో ఒక సంఘమును గురించి చేసిన నిర్దేశము, తత్సమాన సంస్థను గూర్చి చేసిన నిర్దేశముగా భావించబడవలెను;

(బి) సంఘము యొక్క లేదా సంఘమునకు చెందిన చర, స్థిరాస్తులన్నియు తత్సమాన సంస్థలో నిహితమగును;

(సి) సంఘమునకు గల అన్ని హక్కులు మరియు దాయిత్వములు తత్సమాన సంస్థకు అంతరణ చేయబడి, ఆ సంస్థ యొక్క హక్కులు మరియు దాయిత్వములై ఉండును; మరియు

(డి) అట్టి ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము సంఘముచే నియుక్తుడైన ప్రతి వ్యక్తి, పింఛను, సెలవు, గ్రాట్యుటీ, భవిష్యనిధి మరియు ఇతర విషయముల గురించి, ఈ చట్టము చేయకుండినచో, అతడు కలిగియుండెడు అదే పదావధి, అదే ప్రతిమూల్యము, అవే నిబంధనలు మరియు షరతులపై మరియు అవే హక్కులు, విశేషాధికారములతో తత్సమానమైన సంస్థలో పదవిని లేక సర్వీసును కలిగియుండవలెను మరియు అతని ఉద్యోగము పరిసమాప్తము చేయబడునంతవరకు లేక పరినియమములచే అట్టి పదావధి, ప్రతి మూల్యము, నిబంధనలు మరియు షరతులు తగురీతిగా మార్పు చేయబడిననే తప్ప మరియు అంతవరకు అట్లు కొనసాగవలెను:

అయితే, అట్లు చేసిన మార్పు ఆ ఉద్యోగికి అంగీకారయోగ్యము కానిచో, సంస్థ అతని ఉద్యోగమును, ఆ ఉద్యోగి కుదుర్చుకొనిన కాంట్రాక్టు నిబంధనల ప్రకారము లేదా ఈ విషయమున అందులో ఎట్టి నిబంధన చేయబడనిచో శాశ్వత ఉద్యోగి విషయములో మూడు మాసముల ప్రతిమూల్యమునకు సమానమైన మరియు ఇతర ఉద్యోగుల విషయములో ఒక మాసము ప్రతిమూల్యమునకు సమానమైన నష్టపరిహారమును ఇచ్చుట ద్వారా అతని ఉద్యోగమును పరిసమాప్తము చేయవచ్చును.

విశదీకరణ:- ఈ చట్టమును ప్రారంభించుట కొరకు ఈ పరిచ్ఛేదములోని నిర్దేశములో ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతికి సంబంధించి, సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 1994 యొక్క నిబంధనలు అమలులోనికి వచ్చిన తేదీకి చేయబడిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

రూర్కీ సాంకేతిక సంస్థను నిగమితము చేయుట వలన ప్రభావము.

5-ఏ. సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002 ప్రారంభమైన మీదట మరియు అప్పటి నుండి,-

(ఎ) (ఈ చట్టములో కాకుండా) ఏదేని ఇతర శాసనము లేదా ఏదేని కాంట్రాక్టు లేదా ఏదేని ఇతర పత్రములో రూర్కీ విశ్వవిద్యాలయమును గురించి చేసిన నిర్దేశము, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీని గూర్చి చేసిన నిర్దేశముగా భావించబడ వలెను;

(బి) రూర్కీ విశ్వవిద్యాలయము యొక్క లేదా రూర్కీ విశ్వవిద్యాలయమునకు చర, స్థిరాస్తులన్నియు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీలో నిహితమగును;

(సి) రూర్కీ విశ్వవిద్యాలయమునకు గల అన్ని హక్కులు మరియు దాయిత్వములు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీకి అంతరణ చేయబడి, ఆ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీ యొక్క హక్కులు మరియు దాయిత్వములై ఉండును;

(డి) అట్టి ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము రూర్కీ విశ్వవిద్యాలయముచే నియుక్తుడైన ప్రతి వ్యక్తి, పింఛను, సెలవు, గ్రాట్యుటీ, భవిష్యనిధి మరియు ఇతర విషయముల గురించి, ఈ చట్టము చేయకుండినచో, అతడు కలిగియుండెడు అదే పదావధి, అదే ప్రతిమూల్యము, అవే నిబంధనలు మరియు షరతులపై మరియు అవే హక్కులు విశేషాధికారములతో ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీలో పదవిని లేక సర్వీసును కలిగియుండవలెను మరియు అతని ఉద్యోగము పరిసమాప్తము చేయబడునంత వరకు లేక పరినియమములచే అట్టి పదావధి, ప్రతిమూల్యము, నిబంధనలు మరియు షరతులు తగురీతిగా మార్పుచేయబడిననే తప్ప మరియు అంతవరకు అట్లు కొనసాగవలెను:

అయితే, అట్లు చేసిన మార్పు ఆ ఉద్యోగికి అంగీకారయోగ్యము కానిచో, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీ అతని ఉద్యోగమును, ఆ ఉద్యోగి కుదుర్చుకొనిన కాంట్రాక్టు నిబంధనల ప్రకారము లేదా ఈ విషయమున అందులో ఎట్టి నిబంధన చేయబడనిచో శాశ్వత ఉద్యోగి విషయములో మూడు మాసముల ప్రతి మూల్యమునకు సమానమైన మరియు ఇతర ఉద్యోగుల విషయములో ఒక మాసము ప్రతి మూల్యమునకు సమానమైన నష్టపరిహారమును ఇచ్చుట ద్వారా అతని ఉద్యోగమును పరిసమాప్తము చేయవచ్చును.

అంతేకాకుండా, తత్సమయమమున అమలునందున్న ఏదేని శాసనము ప్రకారము రూర్కీ విశ్వవిద్యాలయము యొక్క వైస్-ఛాన్సలరుకు మరియు ప్రో-వైస్ ఛాన్సలరుకు పదముల యొక్క ఏ విధమైన రూపములోనైనను చేయు ఏదేని నిర్దేశము లేక ఏదేని ఉపకరణము లేక ఇతర దస్తావేజును ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీ విషయములో వరుసగా డైరెక్టరుకు మరియు డిప్యూటీ డైరెక్టరుకు నిర్దేశించినదిగా అన్వయించుకొనవలెను; మరియు

1948లోని IXవ ఉత్తర ప్రదేశ్ చట్టము.

(ఇ) సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002 ప్రారంభించిన నాటినుండి రూర్కీ విశ్వవిద్యాలయ చట్టము, 1947 యొక్క నిబంధనల క్రింద నియమించబడిన రూర్కీ విశ్వ విద్యాలయము యొక్క వైస్-ఛాన్సలరు ఈ చట్టము క్రింద డైరెక్టరుగా నియమించబడినట్లు భావించవలెను మరియు అతడు మూడు మాసముల కాలావధి వరకు లేక డైరెక్టరును నియమించునంత వరకు ఏది ముందయితే అంతవరకు పదవి యందు వుండవలెను.

విశదీకరణ:- ఈ చట్టమును ప్రారంభించుట కొరకు ఈ పరిచ్ఛేదములోని నిర్దేశములో ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీకి సంబంధించి, సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002 యొక్క నిబంధనలు అమలులోనికి వచ్చిన తేదీకి చేయబడిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

సంస్థల అధికారములు.

6.(1) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ప్రతియొక సంస్థ ఈ క్రింది అధికారములను వినియోగించవలెను మరియు ఈ క్రింది కర్తవ్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(ఎ) సంస్థ సబబని తలచునట్టి, ఇంజనీరింగు, టెక్నాలజి, సైన్సు మరియు ఆర్ట్సు శాఖలలో బోధన, మరియు పరిశోధన కొరకును, అట్టి శాఖలలో విద్యను అభివృద్ధిచేసి జ్ఞానాన్ని వ్యాప్తి నొందించుట కొరకును ఏర్పాటుచేయుట;

(బి) పరీక్షలను నిర్వహించి, డిగ్రీలు, డిప్లొమాలు మరియు ఇతర విద్యా విషయక గౌరవములను, బిరుదులను ఇచ్చుట;

(సి) గౌరవ డిగ్రీలను లేక ఇతర గౌరవములను ప్రదానము చేయుట;

(డి) ఫీజులు మరియు ఇతర ఛార్జీలను నియతము చేయుట, డిమాండు చేసి పుచ్చుకొనుట;

(ఇ) విద్యార్థుల నివాసము కొరకు హాళ్లు, హాస్టళ్లు స్థాపించుట, నిర్వహించుట మరియు నడుపుట;

(ఎఫ్) సంస్థ యొక్క విద్యార్థుల నివాసమును పర్యవేక్షించుట, నియంత్రించుట మరియు క్రమశిక్షణను క్రమబద్ధము చేయుట, వారి ఆరోగ్య, సాధారణ సంక్షేమములను, సాంస్కృతిక మరియు సామూహిక జీవనాన్ని దోహదపరచుటకై ఏర్పాట్లు చేయుట;

(జి) సంస్థ విద్యార్థుల కొరకు, నేషనల్ కేడెట్ కోరు యూనిట్ల నిర్వహణకై ఏర్పాటు చేయుట;

(హెచ్) విద్యా విషయక మరియు ఇతర పదవులను ఏర్పరచి (డైరెక్టరు విషయములో తప్ప) అందు నియామకములను చేయుట;

(ఐ) పరినియమములను, అధ్యాదేశములను రూపొందించుట, మరియు వాటిని మార్చుట, సవరించుట, లేదా రద్దు చేయుట;

(జె) సంస్థకు చెందిన లేదా అందు నిహితమైన ఏవేని ఆస్తుల విషయములో, తమ లక్ష్యములను సాధించుటకు వీలైనదని సంస్థ భావించిన రీతిలో వ్యవహరించుట;

(కె) ప్రభుత్వము నుండి దానములు, గ్రాంట్లు, విరాళములు లేక ప్రయోజనములను స్వీకరించుట, మరియు మరణశాసనకర్తలు, దాతలు, లేదా సందర్భమునుబట్టి అంతరణకర్తల నుండి చర, స్థిరాస్తుల పరిక్థములను, విరాళములను, అంతరణలను స్వీకరించుట;

(ఎల్) ఆ సంస్థ లక్ష్యముల వలె పూర్తిగా గాని పాక్షికముగా గాని కలిగియుండి ప్రపంచములో ఏ భాగము నందున్నవైనను, విద్యా సంస్థలు లేక ఇతర సంస్థలు ఉపాధ్యాయులను లేక విద్యావేత్తలను పరస్పరం పంపుకొనుట ద్వారాను మరియు సాధారణముగా తమ ఉమ్మడి లక్ష్యములకు సహాయకరమగు రీతిలోను సహకరించుట;

(ఎమ్) ఫెలోషిప్పులు, స్కాలర్ షిప్పులు (ఎగ్జిబిషన్లు), బహుమతులు మరియు మెడల్లును ఏర్పాటు చేసి వాటిని ప్రదానము చేయుట; మరియు

(ఎన్) సంస్థ యొక్క అన్ని లేక ఏవేని లక్ష్యముల సాధనకు అవసరము, ఆనుషంగికము లేదా సానుకూలము అగునట్టి అన్ని పనులను చేయుట;

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమివున్నప్పటికినీ విజిటరు యొక్క పూర్వానుమతి లేకుండ సంస్థ ఏదేని స్థిరాస్తిని ఏ రీతిలోను వ్యయనము చేయరాదు.

సంస్థలు అన్ని జాతులు మరియు వర్గముల వారి కొరకు అందుబాటులో ఉండుట.

7.(1) స్త్రీ-పురుషులందరు జాతి, కుల, మత, వర్గ భేదము లేకుండ ప్రతి సంస్థలో చేరుటకు అందుబాటులో ఉండవలెను మరియు విద్యార్థుల ప్రవేశముపై అధ్యాపకులు లేదా ఉద్యోగుల నియామకముపై లేదా ఏదేని ఇతర సంబంధిత విషయములలో మత విశ్వాసమునకు లేక మాతావలంబనకు సంబంధించినట్టి ఏ పరీక్షను గాని షరతునుగాని విధించరాదు.

(2) ఈ పరిచ్ఛేద భావము మరియు ఉద్దేశములకు విరుద్ధముగా షరతులు లేక బాధ్యతలు ఇమిడియున్నవని కౌన్సిలు అభిప్రాయపడినపుడు ఏదేని సంస్థ ఏదేని ఆస్తి యొక్క ప్రరిక్థమును, విరాళమును లేదా అంతరణను చేసినాగాని స్వీకరించరాదు.

సంస్థలో బోధన.

8. ప్రతియొక్క సంస్థలో బోధన అంతయు, సంస్థచే లేక దాని పేర ఈ విషయమున చేయబడిన పరినియమములను మరియు అధ్యాదేశముల ప్రకారము జరుపబడవలెను.

విజిటరు.

9.(1) భారత రాష్ట్రపతి, ప్రతియొక్క సంస్థకు విజిటరుగా ఉండవలెను.

(2) విజిటరు, ఏదేని సంస్థ పనితీరును మరియు ప్రగతిని సమీక్షించుటకై మరియు దాని వ్యవహారములలో పరిశీలనలు జరుపుటకై మరియు వాటిపై విజిటరు ఆదేశించునట్టి రీతిలో నివేదికలు సమర్పించుటకై ఒకరిని లేక అంతకంటే ఎక్కువ మందిని నియమించవచ్చును.

(3) విజిటరు, అట్టి ఏదేని నివేదిక అందిన మీదట, ఆ నివేదికలో వ్యవహరింప బడిన ఏదేని విషయములో, తాను అవసరమని భావించునట్టి చర్య తీసుకొనవచ్చును మరియు అట్టి ఆదేశములను జారీచేయవచ్చును, ఆ సంస్థ, అట్టి ఆదేశములను తప్పనిసరిగా పాటించవలసియుండును.

సంస్థల ప్రాధికారులు.

10. సంస్థలో ఈ క్రింది ప్రాధికారులుండవలెను, వారెవరనగా:-

(ఎ) బోర్డు గవర్నర్లు;

(బి) సెనేటు; మరియు

(సి) ఆ సంస్థ యొక్క ప్రాధికారులుగా పరినియమములచే ప్రఖ్యానించబడునట్టి ఇతర ప్రాధికారులు.

గవర్నర్ల బోర్డు.

11. సంస్థ యొక్క బోర్డు ఈ క్రింది వ్యక్తులతో కూడియుండవలెను, వారెవరనగా:-

(ఎ) విజిటరుచే నామనిర్దేశము చేయబడు ఛైర్మను;

(బి) పదవీరీత్యా డైరెక్టరు;

(సి) సంస్థ ఉన్న మండలము ఏ రాజ్యములతో కూడియున్నదో అట్టి ప్రతి రాజ్య ప్రభుత్వముచే, ప్రముఖ సాంకేతిక విజ్ఞానులుగాను పారిశ్రామికవేత్తలుగాను తాము అభిప్రాయపడునట్టి వ్యక్తుల నుండి, నామనిర్దేశము చేయబడు వ్యక్తి ఒకరు;

(డి) విద్య, ఇంజనీరింగు లేదా సైన్సుకు సంబంధించి విశేష పరిజ్ఞానము, లేదా వ్యావహారిక అనుభవము కలిగివుండి, కౌన్సిలుచే నామనిర్దేశము చేయబడు వ్యక్తులు నలుగురు; మరియు

(ఇ) సెనేటుచే నామనిర్దేశము చేయబడు, సంస్థ యొక్క ప్రొఫెసర్లు ఇద్దరు.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదములో "మండలము" అను పదమునకు, ఈ చట్ట ప్రయోజనముల కొరకు అఖిల భారత సాంకేతిక విద్యా కౌన్సిలుచే తత్సమయమున డిమార్కేట్ చేయబడిన "మండలము" అని అర్థము.

బోర్డు సభ్యుల పదవీ కాలావధి, వారి పదవులలోని ఖాళీలు, వారికి చెల్లింపవలసిన బత్తెములు.

12.(1) ఈ పరిచ్ఛేదములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, బోర్డు యొక్క ఛైర్మను లేక ఎవరేని ఇతర సభ్యుని పదవీ కాలావధి, అతడు నామనిర్దేశము చేయ బడిన తేదీ నుండి మూడు సంవత్సరములపాటు ఉండవలెను.

(2) పదవీ రీత్యా సభ్యుని పదవీ కాలావధి, అతడు ఏ పదవిని బట్టి సభ్యుడయినాడో ఆ పదవిని అతడు కలిగియున్నంత కాలము అందు కొనసాగుచుండును.

(3) 11వ పరిచ్ఛేదపు ఖండము (ఇ) క్రింద నామనిర్దేశము చేయబడిన సభ్యుని పదవీ కాలావధి, అతడు ఏ సంవత్సరములో నామనిర్దేశము చేయబడినాడో ఆ సంవత్సరపు జనవరి 1వ దినము నుండి రెండు సంవత్సరముల వరకు ఉండును.

(4) ఆకస్మిక ఖాళీని భర్తీ చేయుటకు నామనిర్దేశము చేయబడిన సభ్యుని పదవీ కాలావధి, అతడు ఎవరి స్థానములో సభ్యుడిగా నామనిర్దేశితుడయినాడో ఆ సభ్యుని పదవీ కాలావధిలో మిగిలియున్న కాలము వరకు కొనసాగును.

(5) ఈ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికినీ, పదవి నుండి నిష్క్రమించు సభ్యుడు, కౌన్సిలు ఇతర విధముగా ఆదేశించిననే తప్ప, అతని స్థానములో సభ్యుడిగా మరొక వ్యక్తి నామనిర్దేశము చేయబడునంత వరకు పదవియందు కొనసాగును.

(6) బోర్డు సభ్యులు, పరినియమముల ద్వారా ఏర్పాటు చేయబడినట్టి బత్తెము ఏదేని ఉన్నచో, దానిని సంస్థ నుండి పొందుటకు హక్కు కలిగివుందురు. అయితే, 11వ పరిచ్ఛేదపు ఖండములు (బి) మరియు (ఇ)లో పేర్కొన్న వ్యక్తులు కానట్టి ఏ సభ్యుడును, ఈ ఉప-పరిచ్ఛేదము కారణముగా ఎట్టి జీతమును పొందుటకు హక్కు కలిగి ఉండడు.

బోర్డు కృత్యములు.

13.(1) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ఏదేని సంస్థ యొక్క బోర్డు, ఆ సంస్థ కార్యకలాపముల సాధారణ అధీక్షణకు, ఆదేశము మరియు నియంత్రణలకు బాధ్యత కలిగి ఉండవలెను మరియు ఈ చట్టము, పరినియమములు మరియు అధ్యాదేశముల ద్వారా ఇతర విధముగా నిబంధించబడనట్టి అధికారములన్నింటిని వినియోగించవలెను. మరియు సెనేటు కార్యములను సమీక్షించుటకు అధికారము కలిగియుండును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లోని నిబంధనలకు భంగము వాటిల్లకుండా, ఏదేని సంస్థ యొక్క బోర్డు,-

(ఎ) సంస్థ యొక్క పరిపాలన, పనితీరుకు సంబంధించిన పాలసీ విషయక ప్రశ్నలపై నిర్ణయములు తీసుకొనవలెను;

(బి) సంస్థలో అధ్యయన కోర్సులను ప్రవేశపెట్టవలెను;

(సి) పరినియమములు చేయవలెను;

(డి) సంస్థలో విద్యా విషయక మరియు ఇతర పదవులను ఏర్పాటు చేసి, అందు వ్యక్తులను నియమించవలెను;

(ఇ) అధ్యాదేశములను పర్యాలోచించుట మరియు మార్చుట లేక రద్దు చేయుటను చేయలెను;

(ఎఫ్) తాను సబబని తలచునట్లుగా రాబోవు ఆర్థిక సంవత్సరమునకు సంస్థ యొక్క వార్షిక నివేదికలను, వార్షిక లెక్కలను మరియు బడ్జెటు అంచనాలపై

పర్యాలోచనచేసి, తీర్మానములను చేయవలెను, మరియు అభివృద్ధి ప్రణాళికల వివరణతోపాటు వాటిని కౌన్సిలుకు సమర్పించవలెను;

(జి) ఈ చట్టము ద్వారా లేదా పరినియమముల ద్వారా తమకు ఒసగబడునట్టి ఇతర అధికారములను వినియోగించవలెను మరియు విధించబడినట్టి ఇతర కర్తవ్యములను నిర్వ ర్తించవలెను.

(3) ఈ చట్టము క్రింద తమ అధికారములను వినియోగించుటకును, తమ కర్తవ్యములను నిర్వ ర్తించుటకును తాము అవసరమని పర్యాలోచించునట్టి కమిటీలను నియమించుటకును బోర్డు అధికారము కలిగియుండును.

సెనేటు.

14. ప్రతి సంస్థ యొక్క సెనేటు, ఈ క్రింది వారితో కూడియుండవలెను, వారెవరనగా:-

(ఎ) పదవీరీత్యా డైరెక్టరు, ఈయన సెనేటుకు ఛైర్మనుగా ఉండవలెను;

(బి) పదవీరీత్యా డిప్యూటీ డైరెక్టరు;

(సి) సంస్థలో విద్యను గరపుటకు సంస్థ నియమించిన లేదా అట్లు గుర్తించిన ప్రొఫెసర్లు;

(డి) ఛైర్మను డైరెక్టరుతో సంప్రదించి సంస్థ ఉద్యోగులు కానట్టి సైన్సు, ఇంజనీరింగు, మానవీయ శాస్త్రాలలో ప్రముఖ విద్యావేత్తల నుండి ఒక్కొక్కరి చొప్పున నామనిర్దేశము చేయబడు ముగ్గురు వ్యక్తులు, మరియు

(ఇ) పరినియమములలో నిబంధించబడినట్టి సిబ్బందిలోని ఇతర సభ్యులు.

సెనేటు కృత్యములు.

15. ఈ చట్టము, పరినియమములు మరియు అధ్యాదేశముల నిబంధనలకు లోబడి, ఒక సంస్థ యొక్క సెనేటు, సంస్థ యొక్క నియంత్రణను, సాధారణ క్రమబద్ధీకరణను కలిగి ఆ సంస్థలో బోధన, విద్య మరియు పరీక్షా ప్రమాణముల నిర్వహణకు బాధ్యత వహించ వలెను, మరియు పరినియమముల ద్వారా తమకు ఒసగబడునట్టి ఇతర అధికారములను వినియోగించవలెను మరియు విధింపబడునట్టి ఇతర కర్తవ్యములను నిర్వ ర్తించవలెను.

బోర్డు ఛైర్మను.

16.(1) ఛైర్మను సాధారణముగా బోర్డు సమావేశములకు మరియు సంస్థ యొక్క స్నాతకోత్సవములకు అధ్యక్షత వహించవలెను.

(2) బోర్డు తీసుకొనిన నిర్ణయములు అమలు జరుగునట్లు చూచుట ఛైర్మను కర్తవ్యమై ఉండును.

(3) ఛైర్మను ఈ చట్టము లేదా పరినియమముల ద్వారా తనకు అప్పగించినట్టి ఇతర అధికారములను వినియోగించవలెను మరియు అట్టి ఇతర కర్తవ్యములను నిర్వర్తించ వలెను.

డైరెక్టరు.

17.(1) ప్రతి సంస్థ యొక్క డైరెక్టరు, విజిటరు పూర్వామోదముతో కౌన్సిలుచే నియమించబడవలెను.

(2) డైరెక్టరు సంస్థ యొక్క ప్రధాన విద్యా విషయక మరియు కార్యనిర్వాహక అధికారిగా ఉండవలెను, మరియు సంస్థ యొక్క సక్రమ పరిపాలనకు, విద్యా బోధనకు అందు క్రమశిక్షణ నిర్వహణకు బాధ్యుడై ఉండును.

(3) డైరెక్టరు, వార్షిక నివేదికలను, లెక్కలను బోర్డుకు సమర్పించవలెను.

(4) డైరెక్టరు, ఈ చట్టము లేదా పరినియమములు లేదా అధ్యాదేశముల ద్వారా తనకు అప్పగించినట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి ఇతర కర్తవ్యము లను నిర్వర్తించవలెను.

డిప్యూటీ డైరెక్టరు.

18. ప్రతి సంస్థ యొక్క డిప్యూటీ డైరెక్టరు, పరినియమముల ద్వారా నిబంధించ-బడినట్టి నిబంధనలు మరియు షరతులపై నియమింపబడవలెను, మరియు ఆయన, ఈ చట్టము లేదా పరినియమముల ద్వారా లేదా డైరెక్టరు ద్వారా తనకు అప్పగించబడినట్టి ఇతర అధికారములను వినియోగించవలెను మరియు అట్టి ఇతర కర్తవ్యములను నిర్వర్తించ వలెను.

రిజిస్ట్రారు.

19.(1) ప్రతి సంస్థ యొక్క రిజిస్ట్రారు, పరినియమముల ద్వారా నిబంధించబడినట్టి నిబంధనలు మరియు షరతులపై నియమింపబడవలెను మరియు ఆయన బోర్డు తన బాధ్యతలో ఉంచినట్టి సంస్థ యొక్క రికార్డుల సామాన్య మొహరు మరియు నిధులకు మరియు బోర్డు తనకు అప్పగించినట్టి సంస్థ యొక్క ఏదేని ఇతర ఆస్తికి కస్టోడియను (అభిరక్షకుడు)గా ఉండును.

(2) రిజిస్ట్రారు, బోర్డుకు, సెనేటుకు మరియు పరినియమముల ద్వారా విహిత-పరచినట్టి కమిటీలకు కార్యదర్శిగా వ్యవహరించవలెను.

(3) రిజిస్ట్రారు, తన కృత్యముల సక్రమ నిర్వహణ కొరకై డైరెక్టరుకు జవాబుదారై ఉండును.

(4) రిజిస్ట్రారు, ఈ చట్టము లేదా పరినియమముల ద్వారా లేదా డైరెక్టరు ద్వారా తనకు అప్పగించబడినట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి ఇతర కర్తవ్యములను నిర్వర్తించవలెను.

ఇతర ప్రాధికారులు మరియు అధికారులు.

20. ఇందు ఇంతకుముందు పేర్కొనిన వారుకానట్టి ప్రాధికారుల మరియు అధికారుల అధికారములు మరియు కర్తవ్యములు, పరినియమముల ద్వారా నిర్ధారింపబడ వలెను.

కేంద్ర ప్రభుత్వముచే గ్రాంట్లు.

21. ఈ చట్టము క్రింద సంస్థలు, తమ కృత్యములను సమర్థవంతముగా నిర్వ ర్తించుటకుగాను కేంద్ర ప్రభుత్వము, పార్లమెంటు ఈ విషయమున శాసనము ద్వారా తగిన వినియోజనము చేసిన మీదట ప్రతి సంస్థకు ప్రతి ఆర్థిక సంవత్సరములో తాము సబబని తలచునట్టి డబ్బు మొత్తమును అట్టి రీతిలో చెల్లించవచ్చును.

సంస్థ నిధి.

22.(1) ప్రతి సంస్థ ఒక నిధిని నిర్వహించవలెను, ఆ నిధిలో ఈ క్రిందివి జమచేయ బడవలెను:

(ఎ) కేంద్ర ప్రభుత్వము సమకూర్చిన డబ్బంతయు;

(బి) సంస్థ స్వీకరించిన ఫీజులు మరియు ఇతర ఛార్జీలు అన్నియు;

(సి) గ్రాంట్లు, బహుమతులు, విరాళములు, ఉపకారములు, ప్రరిక్థములు లేదా అంతరణ రూపములో సంస్థకు అందిన డబ్బంతయు; మరియు

(డి) ఏదేని ఇతర రీతిలో లేదా ఏదేని ఇతర వనరు నుండి సంస్థకు అందిన డబ్బంతయు.

(2) ఏదేని సంస్థ నిధిలో జమచేయబడిన డబ్బంతయు కేంద్ర ప్రభుత్వ అనుమతితో సంస్థ నిర్ణయించునట్టి బ్యాంకులలో డిపాజిటు చేయబడవలెను లేదా అట్టి రీతిగా పెట్టుబడి పెట్టవలెను.

(3) ఏదేని సంస్థ యొక్క నిధిని, ఈ చట్టము క్రింద తన అధికారములను వినియోగించుటలోను, మరియు కర్తవ్యములను నిర్వ ర్తించుటలోను అయిన వ్యయములతో సహా, సంస్థకు అగు వ్యయములకు వినియోగించవలెను.

లెక్కలు మరియు ఆడిటు.

23.(1) ప్రతి సంస్థ, సక్రమముగా అకౌంట్లను, ఇతర సంబంధిత రికార్డులను నిర్వ-హించవలెను, మరియు కేంద్ర ప్రభుత్వము భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు-జనరలుతో సంప్రదించి, విహితపరచినట్టి ప్రరూపములో బ్యాలెన్సు షీటు (తులనపత్రము)తో సహా ఒక వార్షిక లెక్కల వివరణను తయారుచేయవలెను.

(2) ప్రతి సంస్థ యొక్క లెక్కలు, భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు-జనరలుచే ఆడిటు చేయబడవలెను, మరియు అట్లు ఆడిటు చేయుటకు సంబంధించి ఆయనకయిన వ్యయమును, సంస్థ, భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు చెల్లించవలెను.

(3) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు-జనరలు, మరియు ఏదేని సంస్థ యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి ఆయనచే నియమింపబడిన ఎవరేని వ్యక్తి,- ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు-జనరలుకు అట్టి ఆడిటు చేయుటకు ఏ హక్కులు, విశేషాధికారములు మరియు ప్రాధికారము ఉండునో, వాటినే కలిగియుండును, మరియు ప్రత్యేకించి, పుస్తకములు, లెక్కలు, సంబంధిత వోచర్లు, మరియు ఇతర దస్తావేజులు మరియు పత్రములను అడిగి తెప్పించుకొనుటకు, మరియు సంస్థ కార్యాలయములను తనిఖీచేయుటకు హక్కు కలిగిఉండును.

(4) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు-జనరలు లేదా ఈ విషయమున ఆయనచే నియమింపబడిన ఎవరేని ఇతర వ్యక్తి ధ్రువీకరించినట్టి ప్రతి సంస్థ యొక్క అకౌంట్లను, దానిపై ఆడిటు నివేదికతోబాటు, ప్రతి సంవత్సరము కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను మరియు కేంద్రప్రభుత్వము, దానిని పార్లమెంటు ఉభయసదనముల సమక్షమున ఉంచునట్లు చేయవలెను.

పింఛను మరియు భవిష్యనిధి.

24.(1) ప్రతి సంస్థ, డైరెక్టరుతో సహా తన ఉద్యోగుల మేలు కొరకు, పరినియమముల ద్వారా విహితపరచినట్టి రీతిలో, అట్టి నిబంధనలకు లోబడి తాను సబబని భావించునట్టి పింఛను, భీమా మరియు భవిష్యనిధులను సంఘటితము చేయవలెను.

1925లో 19.

(2) ఏదేని అట్టి భవిష్యనిధి అట్లు సంఘటితము చేయబడినయెడల, కేంద్ర ప్రభుత్వము, భవిష్యనిధుల చట్టము, 1925 యొక్క నిబంధనలు ప్రభుత్వ భవిష్యనిధికి వర్తించునట్లే అట్టి నిధికి వర్తించునని ప్రఖ్యానించవలెను.

నియామకములు.

25. ఏదేని సంస్థ యొక్క డైరెక్టరు పదవి తప్ప, మిగతా సిబ్బంది పదవుల నియామకములన్నియు పరినియమములలో పేర్కొనబడిన ప్రక్రియననుసరించి,-

(ఎ) అధ్యాపక సిబ్బందిలో, లెక్చరరు లేదా అంతకంటే పై పదవులలో నియామకము జరిగినచో లేదా అధ్యాపకులు కాని సిబ్బందిలో ఏదేని క్యాడరులో నియామకములు జరిగి వాటి గరిష్ఠ జీతపు స్కేలు మాసమునకు ఆరువందల రూపాయలకు మించిన యెడల, ఆ నియామకము బోర్డుచే;

(బి) ఏదేని ఇతర విషయములో డైరెక్టరుచే;

చేయబడవలెను.

పరినియమములు.

26. ఈ చట్టములోని నిబంధనలకు లోబడి, ఈ క్రింది అన్ని లేక వాటిలో ఏవేని విషయముల కొరకై పరినియమములలో నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) గౌరవ డిగ్రీలను ప్రదానము చేయుట;

(బి) బోధనా శాఖలను ఏర్పాటు చేయుట;

(సి) సంస్థలో అధ్యయన కోర్సులకు మరియు సంస్థ యొక్క డిగ్రీల, డిప్లొమాల పరీక్షా ప్రవేశము కొరకు ఫీజులు విధించుట;

(డి) ఫెలోషిప్పులు, స్కాలర్ షిప్పులు, ఎగ్జిబిషన్లు, మెడల్లు మరియు బహుమతులను ఏర్పాటుచేయుట;

(ఇ) సంస్థ యొక్క అధికారుల పదవీకాలము మరియు వారి నియామకపు పద్ధతి;

(ఎఫ్) సంస్థ యొక్క అధ్యాపకుల అర్హతలు;

(జి) సంస్థ యొక్క అధ్యాపక మరియు ఇతర సిబ్బంది వర్గీకరణ, నియామకపు పద్ధతి మరియు సర్వీసు నిబంధనల మరియు షరతుల నిర్ధారణ;

(హెచ్) సంస్థ యొక్క అధికారుల, ఉపాధ్యాయుల మరియు ఇతర సిబ్బంది మేలు కొరకు పింఛను, భీమా మరియు భవిష్యనిధులను సంఘటితము చేయుట;

(ఐ) సంస్థ యొక్క ప్రాధికారులను ఏర్పాటు చేయుట, వారి అధికారములు మరియు కర్తవ్యములు;

(జె) హాళ్లు మరియు హాస్టళ్ల స్థాపన మరియు నిర్వహణ;

(కె) సంస్థ యొక్క విద్యార్థుల నివాస షరతులు మరియు హాళ్లు, హాస్టళ్లలో నివసించుటకై విధించదగు ఫీజులు మరియు ఇతర ఛార్జీలు;

(ఎల్) బోర్డు సభ్యులలో ఏర్పడు ఖాళీలను భర్తీ చేయు రీతి;

(ఎం) బోర్డు ఛైర్మనుకు మరియు సభ్యులకు చెల్లించదగు బత్తెములు;

(ఎన్) బోర్డు యొక్క ఉత్తరువుల మరియు నిర్ణయముల అధిప్రమాణీకరణ;

(ఒ) బోర్డు, సెనేటు లేక ఏదేని ఇతర కమిటీ యొక్క సమావేశములు, అట్టి సమావేశములలో ఉండవలసిన కోరము, మరియు వాటి కార్యకలాప నిర్వహణలో అనుసరించదగు కార్య ప్రక్రియ;

(పి) ఈ చట్టముచే పరినియమముల ద్వారా విహితపరచిన లేదా విహితపరచబడ వలసిన ఏదేని ఇతర విషయము.

పరినియమములను చేయు పద్ధతి.

27.(1) ప్రతి సంస్థ యొక్క మొదటి పరినియమములను విజిటరు యొక్క పూర్వా-మోదముతో కౌన్సిలు రూపొందించవలెను, మరియు దాని ప్రతి నొకదానిని సాధ్య మైనంత శీఘ్రముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము యొక్క సమక్షమున ఉంచవలెను.

(2) బోర్డు ఎప్పటికప్పుడు, ఈ పరిచ్ఛేదములో ఇటు తరువాత నిబంధించిన రీతిలో కొత్త పరినియమములను గాని పరినియములకు చేర్పులుగాని చేయవచ్చును, లేక పరినియమములను సవరించుట గాని రద్దు చేయుటగాని చేయవచ్చును.

(3) ప్రతి కొత్త పరినియమము లేదా పరినియమములకు చేర్పు లేదా పరినియ-మము యొక్క ఏదేని సవరణ లేదా రద్దు విజిటరు యొక్క పూర్వానుమతి కలిగివుండవలెను,

ఆయన దానికి ఆమోదము తెలుపవచ్చును లేదా ఆమోదమును ఆపివుంచవచ్చును లేదా బోర్డు పర్యాలోచన కొరకు తిరిగి పంపవచ్చును.

(4) ఒక కొత్త పరినియమము లేదా ప్రస్తుతమున్న పరినియమమును సవరిస్తూ లేదా రద్దుచేస్తూ చేసిన పరినియమము విజిటరు ఆమోదము పొందిననే తప్ప శాసనమాన్యత కలిగియుండదు.

అధ్యాదేశములు.

28. ఈ చట్టము యొక్క మరియు పరినియమముల యొక్క నిబంధనలకు లోబడి ప్రతి సంస్థ ఈ క్రింద తెలిపిన అన్ని లేక వాటిలో ఏవేని నియమముల కొరకు అధ్యాదేశముల ద్వారా నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) సంస్థలో విద్యార్థుల ప్రవేశము;

(బి) సంస్థ యొక్క అన్ని డిగ్రీలు మరియు డిప్లొమాలను అధ్యయన కోర్సులను నిర్ధారణ చేయుట;

(సి) సంస్థ యొక్క డిగ్రీ లేదా డిప్లొమా కోర్సులకు మరియు పరీక్షలకు విద్యార్థులను అనుమతించవలసిన షరతులు మరియు డిగ్రీల మరియు డిప్లొమాల కొరకు వారికి ఉండవలసిన యోగ్యత;

(డి) ఫెలోషిప్పులు, స్కాలరుషిప్పులు, ఎగ్జిబిషన్లు, మెడళ్లు మరియు బహుమతులు ఇచ్చుటకు షరతులు;

(ఇ) పరీక్షా నికాయముల, పరీక్షకుల, మోడరేటర్ల యొక్క నియామకపు షరతులు మరియు పద్ధతి మరియు వారి కర్తవ్యములు;

(ఎఫ్) పరీక్షలను జరుపుట;

(జి) సంస్థ యొక్క విద్యార్థులలో క్రమశిక్షణను అమలుపరచుట;

(హెచ్) ఈ చట్టము లేదా పరినియమములచే అధ్యాదేశము ద్వారా నిబంధింప బడిన లేక నింబధింపబడదగు ఏదేని ఇతర విషయము.

అధ్యాదేశములను చేయు పద్ధతి.

29.(1) ఈ పరిచ్ఛేదములో ఇతర విధముగా నింబంధించబడియున్ననే తప్ప, అధ్యాదేశములను సెనేటు చేయవలెను.

(2) సెనేటు చేసిన అన్ని అధ్యాదేశములు అది ఆదేశించునట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చును, అయితే ఆ విధముగా చేయబడిన ప్రతి అధ్యాదేశమును

సాధ్యమైనంత శీఘ్రముగా బోర్డుకు సమర్పించవలెను, మరియు బోర్డు దాని తరువాతి సమావేశములో దానిని పర్యాలోచించవలెను.

(3) తీర్మానము ద్వారా అట్టి ఏదేని అధ్యాదేశమును మార్చుటకు లేదా రద్దు చేయుటకు బోర్డు అధికారమును కలిగియుండును, మరియు అధ్యాదేశము అట్టి తీర్మానపు తేదీ నుండి మార్పుచేయబడిన రూపములోనుండును లేదా సందర్భమును బట్టి రద్దగును.

మధ్యవర్తిత్వ ట్రిబ్యునలు.

30.(1) ఒక సంస్థ మరియు దాని యొక్క ఎవరేని ఉద్యోగుల మధ్య చేసికొనిన ఏదేని కాంట్రాక్టు పర్యవసానముగా ఏర్పడిన ఏదేని వివాదమును, సంబంధిత ఉద్యోగి అభ్యర్థనపై గాని లేక సంస్థ ప్రేరణపై గాని మధ్యవర్తిత్వ ట్రిబ్యునలుకు నిర్దేశించవలెను. ఈ ట్రిబ్యునలు, సంస్థచే నియమింపబడిన సభ్యునితోను, ఉద్యోగి నామనిర్దేశము చేసిన సభ్యుని తోను, విజిటరుచే నియమింపబడిన అధినిర్ణాయకునితోను కూడియుండవలెను.

(2) ట్రిబ్యునలు నిర్ణయము అంతిమమైనదిగా యుండును మరియు అది ఏ న్యాయస్థానములోనూ ప్రశ్నింపబడరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (1) ద్వారా మధ్యవర్తిత్వ ట్రిబ్యునలుకు నిర్దేశించవలసి యున్న ఏదేని విషయముపై ఏదేని న్యాయస్థానములో ఎట్టి దావా వేయబడరాదు లేదా న్యాయిక చర్య తీసుకొనబడరాదు.

(4) మధ్యవర్తిత్వ ట్రిబ్యునలు తమ ప్రక్రియను తామే క్రమబద్ధము చేసుకొనుటకు అధికారమును కలిగియుండును.

(5) మధ్యవర్తిత్వమునకు సంబంధించి తత్‌సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఉన్నదేదియూ ఈ పరిచ్ఛేదము క్రింద మధ్యవర్తిత్వమునకు వర్తించదు.

## అధ్యాయము - III

## కౌన్సిలు.

కౌన్సిలు స్థాపన.

31.(1) కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమున నిర్దిష్టపరచునట్టి తేదీ నుండి కౌన్సిలు అని పిలువబడు ఒక కేంద్ర నికాయమును స్థాపించ వచ్చును.

(2) కౌన్సిలులో ఈ క్రింది సభ్యులు ఉండవలెను, వారెవరనగా:-

(ఎ) కేంద్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ బాధ్యత వహించిన మంత్రి, పదవీరీత్యా ఛైర్మనుగా ఉండవలెను;

(బి) ప్రతి సంస్థ ఛైర్మను - పదవీరీత్యా;

(సి) ప్రతి సంస్థ డైరెక్టరు - పదవీరీత్యా;

(డి) విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషను ఛైర్మను - పదవీరీత్యా;

(ఇ) విజ్ఞాన శాస్త్రము మరియు పారిశ్రామిక పరిశోధనా కౌన్సిలు యొక్క డైరెక్టరు - జనరలు - పదవీరీత్యా;

(ఎఫ్) భారత విజ్ఞాన శాస్త్ర సంస్థ బెంగళూరు కౌన్సిలు యొక్క ఛైర్మను, పదవీరీత్యా;

(జి) భారత విజ్ఞాన శాస్త్ర సంస్థ, బెంగళూరు యొక్క డైరెక్టరు, పదవీరీత్యా;

(హెచ్) కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడు వ్యక్తులు ముగ్గురు - ఒకరు సాంకేతిక విద్యకు సంబంధించిన మంత్రిత్వ శాఖకు, మరొకరు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు, మూడవ వ్యక్తి ఏదేని ఇతర మంత్రిత్వ శాఖకు ప్రాతినిధ్యము వహించవలెను;

(ఐ) అఖిల భారత సాంకేతిక విద్యా కౌన్సిలుచే నామనిర్దేశము చేయబడు వ్యక్తి ఒకరు;

(జె) విద్య, పరిశ్రమ, విజ్ఞాన శాస్త్ర లేక సాంకేతికపరంగా విశేష పరిజ్ఞానము, లేక వ్యావహారిక అనుభవము కలిగిన వారి నుండి, ముగ్గురుకు తగ్గకుండాను అయిదుగురికి మించకుండాను విజిటరుచే నామనిర్దేశము చేయబడు వ్యక్తులు;

(కె) ముగ్గురు పార్లమెంటు సభ్యులు - లోక్ సభ, తమ సభ్యులలో నుండి ఇద్దరిని మరియు రాజ్యసభ, తమ సభ్యులలో నుండి ఒకరిని ఎన్నుకొనవలెను.

(3) సాంకేతిక విద్యకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ నుండి ఒక అధికారి, కౌన్సిలు కార్యదర్శిగా వ్యవహరించుటకు ఆ ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడవలెను.

కౌన్సిలు సభ్యుల పదవీ కాలావధి, వారి పదవులలోని ఖాళీలు, వారికి చెల్లింపదగిన బత్తెములు.

32.(1) ఈ పరిచ్ఛేదములో ఇతర విధముగా నిబంధింపబడిననే తప్ప, కౌన్సిలు సభ్యుని పదవీ కాలావధి అతని నామనిర్దేశము చేయబడిన లేదా సందర్భానుసారముగ అతడు ఎన్నికయిన తేదీ నుండి మూడు సంవత్సరముల పాటు ఉండవలెను.

(2) పదవీ రీత్యా సభ్యుని పదవీ కాలావధి, అతడు ఏ పదవినిబట్టి సభ్యుడైనాడో ఆ పదవిని అతడు కలిగియున్నంత కాలము అందు కొనసాగుచుండును.

(3) 31వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (హెచ్)లో పేర్కొనిన కౌన్సిలు యొక్క సభ్యుడు, కేంద్ర ప్రభుత్వ అనుగ్రహమున్నంత కాలము ఆ పదవి యందుండును.

(4) 31 వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (కె) క్రింద ఎన్నికయిన సభ్యుని పదవీ కాలావధి, అతడు ఎన్నికైన సభ యొక్క సభ్యునిగా ఉండుట విరమించిన వెంటనే ముగియును.

(5) ఆకస్మిక ఖాళీని భర్తీ చేయుటకుగాను నామనిర్దేశము చేయబడిన లేదా ఎన్నికయిన సభ్యుని పదవీ కాలావధి అతడు, ఎవరి స్థానములో నామనిర్దేశితుడైనాడో లేదా ఎన్నికయినాడో, ఆ వ్యక్తి యొక్క పదవీ కాలావధిలో మిగిలివున్న కాలము వరకు కొనసాగును.

(6) ఈ పరిచ్ఛేదములో ఏమివున్నప్పటికినీ, పదవి నుండి నిష్క్రమించు సభ్యుడు, కేంద్ర ప్రభుత్వము ఇతర విధముగా ఆదేశించిననే తప్ప, అతని స్థానములో సభ్యుడుగా మరొక వ్యక్తిని నామనిర్దేశము చేయు వరకు లేదా ఎన్నుకొను వరకు పదవి యందు కొనసాగును.

(7) కౌన్సిలు సభ్యులకు కేంద్ర ప్రభుత్వము ద్వారా ఆప్రభుత్వముచే నిర్ధారణ చేయబడునట్టి ప్రయాణ మరియు ఇతర బత్తెములు చెల్లింపబడవలెను. అయితే ఏ సభ్యుడు గాని ఈ ఉప-పరిచ్ఛేదము కారణముగా ఎట్టి జీతమును పొందుటకు హక్కు కలిగిఉండడు.

కౌన్సిలు కృత్యములు.

33.(1) సంస్థలన్నింటి కార్యకలాపములలో సమన్వయము సాధించుట కౌన్సిలు యొక్క సాధారణ కర్తవ్యమై ఉండవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లోని నిబంధనలకు భంగము వాటిల్లకుండ, కౌన్సిలు ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(ఎ) కోర్సుల గడువు, సంస్థలు ప్రదానము చేయు డిగ్రీలు మరియు విద్యా విషయకమైన గౌరవములు, ప్రవేశ ప్రమాణములు, మరియు ఇతర విద్యా విషయములకు సంబంధించిన విషయములలో సలహా ఇచ్చుట;

(బి) కేడర్లు, నియామక పద్ధతులు మరియు ఉద్యోగుల సేవా షరతులు, స్కాలరు షిప్పులు, ఫ్రీషిప్పుల ఏర్పాటు, ఫీజు విధింపు మరియు ఉమ్మడి హితము గల ఇతర విషయములను గురించి పాలసీని నిర్ధారణ చేయుట;

(సి) ప్రతి సంస్థ యొక్క అభివృద్ధి ప్రణాళికలను పరీక్షించి అవసరమని భావించి-నట్టి వాటిని ఆమోదించుట మరియు అట్టి ఆమోదిత ప్రణాళికల ఆర్థిక పరిణామములను స్థూలంగా సూచించుట;

(డి) ప్రతి సంస్థ యొక్క వార్షిక బడ్జెటు అంచనాలను పరీక్షించి, అందు నిమిత్తం, నిధుల కేటాయింపుకు కేంద్ర ప్రభుత్వమునకు సిఫారసు చేయుట;

(ఇ) ఈ చట్టము క్రింద విజిటరు నిర్వర్తించవలసిన ఏదేని కృత్యమునకు సంబంధించి విజిటరు కోరినచో ఆయనకు సలహానిచ్చుట; మరియు

(ఎఫ్) ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద దానికి అప్పగించినట్టి ఇతర కృత్యము లను నిర్వర్తించుట.

కౌన్సిలు యొక్క ఛైర్మను.

34.(1) కౌన్సిలు యొక్క ఛైర్మను, సాధరణముగా కౌన్సిలు సమావేశములకు అధ్యక్షత వహించవలెను.

(2) కౌన్సిలు తీసుకొను నిర్ణయములు అమలు జరుగునట్లు చూచుట ఛైర్మను కర్తవ్యమైయుండును.

(3) ఛైర్మను, ఈ చట్టము ద్వారా తనకు అప్పగింపబడినట్టి ఇతర అధికారము లను వినియోగించవలెను మరియు అట్టి కర్తవ్యములను నిర్వర్తించవలెను.

ఈ అధ్యాయములోని విషయములకు సంబంధించి నియమములు చేయుటకు అధికారము.

35.(1) కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ అధ్యాయపు ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండను, అట్టి నియమములలో ఈ క్రింద పేర్కొనిన అన్ని లేక వాటిలో ఏవేని విషయముల కొరకు నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) కౌన్సిలు సభ్యులలోని ఖాళీలను పూరించు రీతి;

(బి) కౌన్సిలు సభ్యుడిగా ఎంపికగుట కొరకు మరియు సభ్యుడిగా ఉండుట కొరకు నిరర్హతలు;

(సి) ఏ పరిస్థితులలో మరియు ఏ ప్రాధికారము ద్వారా సభ్యులు తొలగింపబడ వచ్చును;

(డి) కౌన్సిలు యొక్క సమావేశములు మరియు అందు కార్యకలాపమును నిర్వహించు ప్రక్రియ;

(ఇ) కౌన్సిలు సభ్యులకు చెల్లించదగు ప్రయాణ మరియు ఇతర భత్యములు; మరియు

(ఎఫ్) కౌన్సిలు యొక్క కృత్యములు మరియు అట్టి కృత్యములను నిర్వర్తించు రీతి.

(3) ఈ అధ్యాయము క్రింద కేంద్ర ప్రభుత్వము చేయు ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగ పార్లమెంటు అధివేశనములో ఉన్నపుడు దాని ప్రతియొక్క సదనము సమక్షమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములోగాని రెండు లేక అంతకు మించి వరుసగా వచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును, మరియు పైన చెప్పిన అధివేశనమునకు

లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటుపిమ్మట, ఆ నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా, ప్రభావరహితమై యుండును, అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## అధ్యాయము - IV
## వివిధ విషయములు.

ఖాళీలు మొదలగు వాటి మూలంగా చర్యలు మరియు ప్రక్రియలు శాసన మాన్యత లేనివి కాకుండుట.

36. ఈ చట్టము, లేదా పరినియమముల క్రింద ఏర్పాటు చేయబడిన కౌన్సిలు లేదా ఏదేని సంస్థ లేదా బోర్డు లేదా సెనేటు లేదా ఏదేని నికాయము, కేవలం-

(ఎ) దానిలో ఏదేని ఖాళీ ఉన్నదను లేక దాని ఏర్పాటులో లోపము ఉన్నదను కారణంగా, లేదా

(బి) అందు సభ్యుడుగా పనిచేస్తున్న వ్యక్తి యొక్క ఎన్నికలో గాని, నామనిర్దేశములోగాని, నియామకములోగాని ఏదేని లోపము ఉన్నదను కారణంగా, లేదా

(సి) కేసు యొక్క గుణాగుణములకు గురికాకుండా దాని ప్రక్రియలో ఏదేని క్రమరాహిత్యము ఉన్నదను కారణంగా--

శాసనమాన్యత లేనివి కారాదు.

చిక్కులను తొలగించు అధికారము.

37. ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ఆ చిక్కును తొలగించుటకు ఆవశ్యకము లేక ఉపయుక్తమని తమకు తోచునట్లుగా ఈ చట్ట ప్రయోజనములకు అననుగుణము కానట్టి నిబంధనలను లేక ఆదేశములను కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో ఉత్తర్వు ద్వారా ప్రచురణ చేయవచ్చును.

పరివర్తనకాలిక నిబంధన.

38. ఈ చట్టములో ఏమియునప్పటికినీ,

(ఎ) ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము అట్లు పనిచేస్తున్న ఒకానొక సంస్థ యొక్క గవర్నర్ల బోర్డు, ఈ చట్టము క్రింద ఆ సంస్థకు కొత్త బోర్డు ఏర్పాటు చేయబడువరకు ఆ విధముగనే కొనసాగవలెను, అయితే ఈ చట్టము క్రింద కొత్త బోర్డు ఏర్పాటైన మీదట, అట్టి ఏర్పాటుకు ముందు పదవియందున్న బోర్డు సభ్యులు తమ పదవుల యందు ఉండుట విరమించవలెను.

(బి) ఈ చట్ట ప్రారంభమునకు ముందు ది కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగు అండ్ టెక్నాలజి, ఢిల్లీకి సంబంధించి ఏర్పాటైన ఏదేని సిబ్బంది కమిటీ మరియు ఏదేని ఇతర సంస్థకు సంబంధించి ఏర్పాటైన ఏదేని అకడమిక్ కౌన్సిలు ఆ సంస్థ కొరకు ఈ చట్టము క్రింద సెనేటు ఏర్పడునంత వరకు ఈచట్టము క్రింద ఏర్పాటైన సెనేటుగా భావింపబడవలెను.

(సి) ఈ చట్టము క్రింద మొదటి పరినియమములు మరియు అధ్యాదేశములు చేయబడునంత వరకు, ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము అమలులో నున్న ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్‌పూర్ యొక్క పరినియమములు, అధ్యాదేశములు, ఆ సంస్థకు వర్తించును మరియు అవసరమగు మార్పులు మరియు అనుకూలాను సవరణలతో ఈ చట్టపు నిబంధనలకు అననుగుణముగా లేనంతమేరకు ఏదేని ఇతర సంస్థకు కూడ వర్తించవలెను;

(డి) ఈ చట్టము క్రింద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతికి సంబంధించి మొదటి పరినియమములు మరియు అధ్యాదేశములు చేయబడునంత వరకు, సాంకేతక సంస్థల (సవరణ) చట్టము, 1994 ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము అమలులోనున్నది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్ పూర్ యొక్క పరినియమములు, అధ్యాదేశములు, ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతికి వర్తించును మరియు అవసరమగు మార్పులు మరియు అనుకూలాను సవరణలతో ఈ చట్టపు నిబంధనలకు అననుగుణముగా లేనంత మేరకు వర్తించవలెను.

(ఇ) ఆ విధంగా పనిచేయుచున్న రూర్ఖీ విశ్వవిద్యాలయము యొక్క సిండికేటు ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహిత పూర్వము వెంటనే ఈచట్టము క్రింద ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్ఖీ కొరకు ఏర్పాటు చేయబడిన ఒక క్రొత్త బోర్డు ఆవిధంగా పనిచేయునంత వరకు కొనసాగవలెను అయితే, ఈ చట్టము క్రింద క్రొత్త బోర్డును ఏర్పాటు చేసిన మీదట అట్టి ఏర్పాటుకు ముందు పదవులను నిర్వహించుచున్న సిండికేటు యొక్క సభ్యులు పదవిని కోల్పోయినట్లుగా భావించవలెను;

(ఎఫ్) ఆ విధంగా పనిచేయుచున్న రూర్ఖీ విశ్వవిద్యాలయము యొక్క అకడమిక్ కౌన్సిలు ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహిత పూర్వము వెంటనే ఈ చట్టము క్రింద ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్ఖీ కొరకు ఏర్పాటుచేయబడిన ఒక క్రొత్త సెనేటు ఆవిధంగా పనిచేయునంత వరకు కొనసాగవలెను. అయితే, ఈ చట్టము క్రింద క్రొత్త సెనేటును ఏర్పాటు చేసిన మీదట అట్టి ఏర్పాటుకు ముందు పదవులను నిర్వహించుచున్న అకడమిక్ కౌన్సిలు యొక్క సభ్యులు పదవిని కోల్పోయినట్లుగా భావించవలెను;

(జి) ఈ చట్టము క్రింద ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీకి సంబంధించి మొదటి పరినియమములు మరియు అధ్యాదేశములు చేయబడునంత వరకు, సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002 ప్రారంభమగుటకు అవ్యవహిత పూర్వము అమలులోనున్న ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ముంబయి యొక్క పరినియమములు, అద్యాదేశములు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీకి మరియు అవసరమగు మార్పులు మరియు అనుకూలాను సవరణలతో ఈ చట్టపు నిబంధనలకు అననుగుణంగా లేనంత మేరకు వర్తించును;

(హెచ్) సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002లో ఏమున్నప్పటికిని 1994-95వ అకడమిక్ సెషన్ ప్రారంభమునకు ముందు లేక ఆ తరువాత రూర్కీ విశ్వ విద్యాలయము యొక్క తరగతులలో చేరినట్టి ఎవరేని విద్యార్థి 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) ప్రయోజనము కొరకు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీ కోర్సులో అధ్యయనము చేసినట్లు భావించవలెను అయితే అట్టి విద్యార్థికి అదేకోర్సు అధ్యయనము కొరకు డిగ్రీనిగాని లేదా డిప్లొమాను గాని అంతకు ముందే ప్రదానము చేసి యుండరాదు;

(ఐ) సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002 యొక్క నిబంధనలను అమలు చేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, అట్టి చిక్కును తొలగించుట కొరకు కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా అవసరమని భావించినట్లుగా ఈ చట్టము యొక్క నిబందనలకు అననుగుణముగా లేనంతమేరకు (అసంగతము కానట్టి) నిబంధనలను చేయవలెను:

అయితే, సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002 ప్రారంభము నుండి 2 సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత ఈ ఖండము క్రింద ఎలాంటి ఉత్తర్వు చేయరాదు.

అంతేకాకుండా, ఈ ఖండము క్రింద చేసిన ప్రతి ఉత్తర్వును దానిని చేసిన తరువాత వీలైనంత తొందరగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను.

"విశదీకరణ 1:-ఈ చట్టమును ప్రారంభించుటకు ఈ పరిచ్ఛేదము యొక్క ఖండములు (ఎ) లోని నిర్దేశములో ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, గౌహతికి సంబంధించి, సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 1994 యొక్క నిబంధనలు అమలులోనికి వచ్చిన తేదీకి చేయబడిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.".

"విశదీకరణ 2.-ఈ చట్టమును ప్రారంభించుట కొరకు ఈ పరిచ్ఛేదములోని ఖండములు (ఇ) మరియు (ఎఫ్)లలోని నిర్దేశములో ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, రూర్కీకి సంబంధించి, సాంకేతిక సంస్థల (సవరణ) చట్టము, 2002 యొక్క నిబంధనలు అమలులోనికి వచ్చిన తేదీకి చేయబడిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.".

రద్దు మరియు వ్యావృత్తులు.

39.(1) ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్ పూర్ చట్టము, 1956 (1956లోని 5వ) ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్లు రద్దు చేయబడినప్పటికిని అనుసూచిలో పొందుపరచబడిన సదరు చట్టపు నిబంధనలు ప్రభావితమై యుండును.

అయితే, సదరు నిబంధనలలో "ఈ చట్టము" అను పదబంధమునకు సదరు నిబంధనలు అని అర్థము.

## అనుసూచి

(39వ పరిచ్ఛేదము చూడుము)

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (ఖరగ్ పూర్) చట్టము, 1956 యొక్క నిబంధనల అమలు కొనసాగుట.

2. ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (ఖరగ్ పూర్)ను జాతీయ ప్రాముఖ్యముగల సంస్థగా ప్రఖ్యానించుట:- పశ్చిమ బెంగాలు రాజ్యమునందలి మిడ్నాపూర్ జిల్లాలోని ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్ పూర్ గా పిలువబడు సంస్థ యొక్క ఉద్దేశాలను జాతీయ ప్రాముఖ్యము గలవిగా రూపొందించవలసివున్నందున ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్ పూర్ అనబడెడి సంస్థను జాతీయ ప్రాముఖ్యముగల సంస్థగా ఇందు- మూలముగా ప్రఖ్యానించడమైనది.

నిర్వచనములు.

3. ఈ చట్టములో, సందర్భమును బట్టి అర్థము వేరుగా నున్ననే తప్ప,--

(బి) "బోర్డు" అనగా ఆ సంస్థ గవర్నర్ల బోర్డు అని అర్థము;

(సి) "ఛైర్మను" అనగా బోర్డు ఛైర్మను అని అర్థము;

(ఇ) "డైరెక్టరు" అనగా సంస్థ డైరెక్టరు అని అర్థము;

(జి) "సంస్థ" అనగా ఈ చట్టము క్రింద నిగమిత మొనర్చబడిన ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల... ఖరగ్ పూర్ అని అర్థము.

నిగమనము.

4.(1) కేంద్ర ప్రభుత్వముచే రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయములో నియమింపబడిన మొదటి ఛైర్మను, మొదటి డైరెక్టరు, మరియు బోర్డు మొదటి సభ్యులైన వ్యక్తులతోను మరియు వ్యక్తులు ఇటు పిమ్మట బోర్డు అధికారులు కాగలిగి లేక సభ్యులుగా నియమింపబడగలిగి అట్టి పదవిని లేక సభ్యత్వమును కలిగియుండుట కొనసాగినంత కాలము వారితోను ...టియుండు ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల... ఖరగ్ పూర్ అను పేరుతో ఒక నిగమ నికాయము ఇందుములముగా ఏర్పాటగును.

(2) ఈ సంస్థ శాశ్వత ఉత్తరాధికారమును మరియు సామాన్య మొహరును కలిగి యుండి సదరు నామముతో దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్ పూర్ లో పని చేయుచున్న ఉద్యోగుల సర్వీసు బదిలీ.

5.(1) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ఈ చట్ట ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్ పూర్ లో శాశ్వతముగా నియమించబడిన ప్రతి వ్యక్తి, అట్టి ప్రారంభమున మరియు అప్పటి నుండి ఆ సంస్థ యొక్క ఉద్యోగియై యుండును మరియు ఆ చట్టము పాస్ చేయబడకుండినట్లుగా ఈ చట్టము ప్రారంభమైన తేదీన అతడు కలిగియుండెడి అదే పదావధి అదే ప్రతిమూల్యము మరియు అవే నిబంధనలు, షరతులు మరియు పింఛను, గ్రాట్యుటీ, భవిష్యనిధి మరియు ఇతర విషయములకు సంబంధించి అవే హక్కులు మరియు విశేషాధికారములతో అందలి పదవిని లేక సర్వీసును కలిగి యుండవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికినీ, సంస్థ, విజిటరు పూర్వామోదముతో ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన ఎవరేని ఉద్యోగుల యొక్క నిబంధనలను, షరతులను మార్చవచ్చును మరియు అట్టి మార్పును ఆ ఉద్యోగి అంగీకరించనపుడు, ఆ ఉద్యోగితో కుదుర్చుకొనిన కాంట్రాక్టులోని నిబంధనల ప్రకారము లేక ఈ విషయమున అందు నిబంధన ఏదియు చేయబడనప్పుడు మూడు మాసముల ప్రతిమూల్యమునకు సమానమైన నష్టపరిహారపు చెల్లింపుతో సంస్థ అతని ఉద్యోగమును పరిసమాప్తము చేయవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనినట్టి ఎవరేని వ్యక్తి కానట్టి ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్ పూర్ లో నియమింపబడిన ప్రతి ఇతర వ్యక్తి, ఈ చట్ట ప్రారంభమున మరియు అప్పటి నుండి, పరినియమముల ద్వారా నిబంధింపబడినట్టి షరతులు మరియు నిబంధనలపై సంస్థ యొక్క ఉద్యోగియై యుండును మరియు అట్టి నిబంధన చేయబడునంత వరకు, అట్టి ఆరంభమునకు అవ్యవహిత పూర్వము అతనికి వర్తించు షరతులు మరియు నిబంధనలపై సంస్థ యొక్క ఉద్యోగియైయుండును.